కేసీఆర్‌పై ఆరోపణలు చేస్తే సహించేది లేదు

- బీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా మాజీ కార్యదర్శి శ్రీరాములు

వెల్దండ, మార్చి 29 : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రదాత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై బీజేపీ నాయకులు అవాక్కులు, చెవాక్కులు మానుకోవాలని ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ మాజీ కార్యదర్శి సోమరాజు శ్రీరాములు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో తాము ఓడిపోతామన్న భయంతో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌పై బురదజల్లే కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న మీరు ఫోన్ ట్యాపింగ్‌పై దమ్ముంటే సీబీఐతో లేదా సిట్టింగ్ జడ్జితో విచారణ చేయించుకోవాలని హితవు పలికారు. తెలంగాణలో బీఆర్ఎస్‌కు 14ఎంపీ స్థానాలు గెలుస్తుందన్నారు. ప్రజలంతా బీఆర్ఎస్‌వైపే ఉన్నారన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

జగన్‌నుస న్మానిస్తున్న నాయకులు

కల్వకుర్తి, మార్చి 29 : ఆమనగల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన కల్వకుర్తికి చెందిన మల్లెపల్లి జగన్‌ను శుక్రవారం ఘనంగా సన్మానించారు. కల్వకుర్తిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణానికి చెందిన మాజీసర్పంచ్, కౌన్సిలర్లు న్యాయవాది జగన్‌ను శాలువాలతో స త్కరించారు. కార్యక్రమంలో ఆనంద్‌కుమార్, సుదర్శన్‌రెడ్డి, మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, షాన్‌వాజ్‌ఖాన్, రమాకాంత్, చంద్రకాంత్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో న్యాయవాదికి సన్మానం

రాజేందర్‌నుస న్మానిస్తున్న మైనారిటీ నాయకులు

అచ్చంపేట, మార్చి 29 : అచ్చంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన గంగాపురం రాజేందర్‌ను శుక్రవారం ఐఎన్‌టీయూసీ, ముస్లీం మైనారిటీ నాయకులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు మహబూబ్‌అలీ, గౌస్‌పాషా, శ్రీరామ్‌నాయక్, చందూనాయక్, రాంచంద్రయ్య, రామస్వామి, వెంకటేశ్, రాజు, మైనారిటీ నాయకుడు ఖాజా పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు చెల్లించాలి

దవాఖాన ఎదుట ఆందోళనచే స్తున్న కార్మికులు

లింగాల, మార్చి 29: పెండింగ్ వేతనాలు చెల్లించాలంటూ శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా దవాఖాన బ్రాంచ్ అధ్యక్షుడు ఈశ్వరయ్య మాట్లాడుతూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులు, సెక్యూరిటీ, పేషంట్ కేర్, సూపర్‌వైజర్ కార్మికులకు సంబంధిత ఏజెన్సీ సకాలంలో వేతనాలు చెల్లించడం లేదని ఆరోపించారు. ఉన్నతాధికారులకు విన్నవించినా ప్రభుత్వం నుంచి బడ్జెట్ రాలేదని చెబుతున్నారని అన్నారు. కార్మికులకు అరకొరగా చెల్లించే వేతనాలు కూడా సకాలంలో ఇవ్వక పోవడంతో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. .పెండింగ్ వేతనాలు చెల్లించక పోతే ఏప్రిల్ 1 నుంచి నిరవధిక సమ్మె చేపడ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కార్మికులు భీమయ్య, జలీల్, నిర్మల, చంద్రకళ, అరుణ, జ్యోతి పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో ఉపాధి కూలీల వివరాలు నమోదు

ఎల్మపల్లిలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో మోహన్‌లాల్

అమ్రాబాద్, మార్చి 29 : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకంలో పనిచేసే కూలీల వివరాలను ప్రత్యేక యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు ఎంపీడీవో మోహన్‌లాల్ తెలిపారు. శుక్రవారం ఆయన మండలంలోని ఎల్మపల్లి గ్రామం లో నిర్వహిస్తున్న ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూలీల వివరాలను యాప్‌లో నమోదు చేయడం వల్ల వారికి కూలి చెల్లింపుల్లో ఎ లాంటి ఇబ్బందులు ఉండవన్నారు. కార్యక్రమంలో ఎంపీవో వెంకటయ్య, ఈసీలు, టీఏ, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు

- బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బ్రహ్మయ్య

సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బ్రహ్మయ్య

కొల్లాపూర్, మార్చి 29: అసెంబ్లీ ఎన్నికల్లో బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు కారంగి బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాంచందర్‌యాదవ్‌తో కలిసి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆచరణలో అమలు కాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అసలు రంగు మూడు నెలల్లోనే బయట పడిందన్నారు. ఇచ్చిన హామీలు అమలు చేయని కాంగ్రెస్ నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో ఏమొఖం పెట్టుకొని మళ్లీ ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. కాంగ్రెస్సోళ్ల మాటలు నమ్మి మోసపోయి గోస పడుతున్న జనం పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పరిమళ ప్రకాశ్, పెద్దమారు మధు, విష్ణువర్ధన్, రవి, శివకుమార్, రాజు, మధు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు,

టెట్‌పై సందేహాలను నివృత్తి చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య

సమావేశంలో మాట్లాడుతున్నరా ష్ట్రయూ టీఎఫ్అ ధ్యక్షుడుజ ంగయ్య

నాగర్‌కర్నూల్, మార్చి 29: రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల విడుదల చేసిన టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్)-2024పై ఉపాధ్యాయుల్లో పలు సందేహాలు నెలకొన్నాయని, వాటిని విద్యాశాఖ రాష్ట్ర అధికారులు నివృత్తి చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆర్.కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంతకు ముందు విడుదల చేసిన అన్ని నోటిఫికేషన్లలో 23 ఆగస్టు 2010కి ముందు సర్వీస్‌లో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ అర్హత మినహాయించబడిందని, కానీ ప్రస్తుత నోటిఫికేషన్‌లో ఆ నిబంధన తొలగించాలని పేర్కొన్నారు. అయితే ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఎవరు రాయాలి, ఏ పేపర్ రాయాలనేది పేర్కొనలేదన్నారు. ఇది ఉపాధ్యాయుల్లో గందరగోళానికి దారి తీస్తుందన్నారు. ఈ నెల 27 నుంచి వచ్చే నెల 10వ తేదీ వరకు దరఖాస్తు గడువు ఉందని, దరఖాస్తు చేయాలా వద్దా, చేస్తే ఏ పేపర్ రాయాలి అనే మీమాంసలో ఉపాధ్యాయులు ఉంటే అధికారులు ఏమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలన్నారు. దీనిపై ఒకటి రెండు రోజుల్లో అన్ని సంఘాల నాయకులు ఐక్యంగా అధికారులను కలిసేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయ ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించిన సీపీఎస్‌ను రద్దు చేయాలని, అందుకు కారణమైన పీఎఫ్ఆర్‌డీఏ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాబోవు విద్యా సంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ శ్రీధర్‌శర్మ, రాష్ట్ర కమిటీ సభ్యుడు చిన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు రమాదేవి, జిల్లా కోశాధికారి బాలరాజు, ఆడిట్ కమిటీ కన్వీనర్ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు చంద్రశేఖర్, మహేశ్‌బాబు, శంకర్, లక్ష్మణ్, శ్రీనివాస్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ నెహ్రూప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంబులెన్స్ ఢీకొని వ్యక్తికి గాయాలు

మల్దకల్, మార్చి 29 : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గురువారం రాత్రి 108 వాహనం ఢీకొని కుర్వ గోవర్ధన్‌కు తీవ్రగాయాలైన ఘటన చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. అయిజ వెళ్లేదారిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన వెళ్తున్న గోవర్ధన్ అనే వ్యక్తిని 108 వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే గద్వాల ప్రభుత్వ దవాఖానకు చికిత్స కోసం తరలించారు. పోలీసులు వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

బైక్ దొంగను పట్టుకున్న స్థానికులు

వడ్డేపల్లి, మార్చి 29 : చోరీ చేసిన బైక్‌ను అమ్మడానికి వచ్చిన యువకుడిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం రాయిచూర్ జిల్లా ఐజపురానికి చెందిన వీరేశ్ అయిజ నుంచి బైక్‌ను దొంగలించి శాంతినగర్‌లోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న బైక్‌పాయింట్ వద్దకు అమ్మడానికి వచ్చాడు. రూ.10వేలకు బైక్ అమ్ముతానని చెప్పగా మె కానిక్ బండి ధ్రువీకరణ పత్రాలు చూపించాలని అడగడం తో అతను తడబడ్డాడు. అతనిపై అనుమానం వచ్చిన మెకానిక్ సమాచారం ఇవ్వగా పోలీసులు అతని పట్టుకొని స్టేషన్ తరలించారు. ఈవిషయం సోషల్ మీడియాలో హల్‌చల్ కావడంతో ఎస్సై సంతోష్‌ను వివరణ కోరగా కేసును పరిశీలిస్తున్నామని పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న గిరిజనులు

కొల్లాపూర్, మార్చి 29: సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని తొలగించిన అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోడేరు మండలం ఎత్తం గట్టుపై గతనెలలో ప్రతిష్ఠించిన గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని అటవీశాఖ అధికారులు అక్రమంగా తొలగించారన్నారు. విగ్రహాన్ని తొలగించిన అటవీ శాఖ అధికారులపై కేసు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్యాణ్‌నాయక్, మంగ్యానాయక్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, మహిళా మెర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి రోజారమణి సంఘం సభ్యులు, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

- డీఎస్పీ శ్రీనివాసులు
- అమ్రాబాద్ పోలీస్‌స్టేషన్ తనిఖీ

రికార్డులనుప రిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

అమ్రాబాద్, మార్చి 29: బాధ్యతగా విధులు నిర్వర్తించాలని అచ్చంపేట డీఎస్పీ శ్రీనివాసులు పోలీసు సిబ్బందికి సూచించారు. శుక్రవారం ఆయన అమ్రాబాద్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పోలీస్ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. స్టేషన్‌కు వచ్చే బాధితులకు తగిన న్యాయం చేయాలన్నారు. బాధ్యతగా విధులు నిర్వహించి సమాజంలో మంచి పేరు సంపాదించాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ శంకర్‌నాయక్, ఎస్సై రమేశ్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుంతలమయంగా బీటీ రహదారులు

- ప్రమాదాల బారిన పడుతున్న వాహనదారులు
- పట్టించుకోని అధికారులు

చర్లతిరుమలాపూర్ – ఎండబెట్ల గ్రామాల మధ్య దెబ్బతిన్న బీటీరోడ్డు

తాడూరు, మార్చి 29 : మండలంలోని బీటీ రోడ్లు దెబ్బతిని గుంతల మయంగా మారడంతో ప్రమాదాల బారిన పడుతున్నామని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన బీటీ రోడ్ల పనుల్లో నాణ్యత పాటించక పోవడంతో బీటీలేచి అధ్వానంగా మరాయని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలోని చర్లతిరుమలాపూర్ నుంచి ఎండబెట్లకు వెళ్లే ప్రధాన రహదారి కల్వర్టు వద్ద బీటీ రోడ్డు దెబ్బతిని గుంతల మయం కావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. రాత్రి వేళ రోడ్డుపై గుంతలు కనిపించక వాహన దారులు ప్రమాదాలకు గురైన ఘటనలు ఉన్నాయంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి దెబ్బతిన్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

అంకితభావంతో అభివృద్ధి చేస్తా

- నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్నఎం పీరా ములు

కొల్లాపూర్, మార్చి 29: ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్‌ను ఆశీర్వదించాలని ఎంపీ పోతుగంటి రాములు అన్నారు. శుక్రవారం కొల్లాపూర్ పట్టణంలో ఓ ఫంక్షన్‌హాల్‌లో బీజేపీ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి భరత్‌కుమార్‌తో కలసి మాట్లాడుతూ తన 30 ఏం డ్ల రాజకీయ ప్రస్థానంలో వివిధ హోదాల్లో ఈ ప్రాంతం అభివృద్ధే ధ్యేయంగా అంకితభావంతో పని చేశానన్నారు. కొట్ర నుంచి కల్వకుర్తి-కొల్లాపూర్, ఏపీలోని నంద్యాల వర కు (167ఎన్ హెచ్)జాతీయ రహదారి మం జూరు కోసం కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీతో పలు దఫాలుగా చర్చించి రహదారి మంజూ రు చేయించడంతో ప్రస్తుతం రోడ్డు పనులు చురుకుగా సాగుతున్నాయన్నారు. కొల్లాపూర్ కు మామిడి ప్రాసెసింగ్‌తో పాటు, అలంపూర్ నుంచి చిన్నంబావి, కొల్లాపూర్, లింగాల అచ్చంపేట మీదుగా శ్రీశైలం వరకు మరో నేషనల్ హైవే నిర్మాణం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్థానికుడైన భరత్ ప్రసాద్‌ను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు జాతీయ బీసీ కమిషన్ మాజీసభ్యుడు తల్లోజు ఆచారి, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్యాణ్‌నాయక్, రోజారమణి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

పెద్దకొత్తపల్లి, మార్చి 29: మండలంలోని నారాయణపల్లి గ్రామానికి చెందిన బాల చంద్రయ్య అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని ఎంపీటీసీ దండు నర్సింహ పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు పరశురాముడు, మురళి, మోహన్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

గేమ్యాతండాను గ్రామంపంచాయతీగా గుర్తించాలి

మాట్లాడుతున్నడీ వైఎఫ్ఐఉ పాధ్యక్షుడుశి వవర్మ

కొల్లాపూర్, మార్చి 29: మండలంలోని ముక్కిడిగుండం గ్రామపంచాయతీలోని గేమ్యాతండాను గ్రామపంచాయతీగా గుర్తించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శివవర్మ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తండాలో నిర్వహించిన బీవైఎఫ్ఐ జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఉన్న తండా అభివృద్ధికి నోచుకోవడంలేదన్నారు. వెంటనే ప్ర భుత్వం గేమ్యాతండాను జీపీగా ప్రకటించాలని కోరారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తారాసింగ్, డీవైఎఫ్ఐ నాయకులు సాయిప్రసాద్, గోపీనాయక్, బాలు, సాయికృష్ణ, సతోశ్, శంకర్, సూర్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను వీడటం సిగ్గు చేటు

వంగూరు, మార్చి 29 : బీఆర్ఎస్ పార్టీలో అధికారం, పదవులు అనుభవించిన వారు నేడు పార్టీ మారడం సిగ్గుచేటని సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నేత ఆంజనేయులు శుక్రవారం ప్రకటనలో మండిపడ్డారు. పార్టీలో కేసీఆర్‌తో విలువ ఇచ్చి తర్వాతి స్థానంలో కూర్చోబెట్టిన కేకే, ఉప-ముఖ్యమంత్రిగా పదవిలో కూర్చోబెట్టిన కడియం శ్రీహరి వంటివారు తమ స్వార్థ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌కు నమ్మకద్రోహం చేశారన్నారు. కష్టకాలంలో పార్టీకి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు దన్నుగా నిలవాల్సిందిపోయి పదవీ వ్యామోహంతో అధికారపార్టీకి దాసోహం కావడం వారి వయస్సుకు ఏ మాత్రం తగదన్నారు. ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని, వారికి రాబోయే కాలంలో గడ్డు పరిస్థితి ఏర్పడక తప్పదన్నారు.

2న మండల సర్వసభ్య సమావేశం

తాడూరు, మార్చి 29 : మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏప్రిల్ 2వ తేదీన ఉదయం 11గంటలకు మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ శ్రీదేవి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సమావేశానికి స్థానిక ప్రజాప్రతినిధులు, కో ఆప్షన్ సభ్యులు, మండల అధికారులు విధిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

జవహర్ (ఫైల్)

అచ్చంపేటరూరల్, మార్చి 29: కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని దుబ్బతండాలో చోటు చేసుకున్నది. సిద్దాపూర్ ఎస్సై పీబీ పవన్‌కుమార్ కథనం ప్రకారం తండాకు చెందిన కేతావత్ జవహర్ (33) కుటుంబ కలహాలతో గురువారం తన వ్యవసాయ పొలంలో కరెంట్ స్తంభానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం అచ్చంపేట ప్రభు త్వ దవాఖానకు తరలించినట్లు తెలిపారు. శుక్రవారం పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

బాలిక అదృశ్యం

తిమ్మాజిపేట, మార్చి 29: మండలంలోని ఓ గ్రామానికి చెందిన 16 ఏండ్ల బాలిక అదృశ్యమైనట్లు ఎస్సై నరేందర్‌రెడ్డి తెలిపారు. ఈనెల 27 వ తేదీ రాత్రి నుంచి కూతురు కనిపించకుండా పోయిందని శుక్రవారం బాలిక తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

ఎక్సైజ్ దాడులు

బెల్లం పానకాన్ని పారబోస్తున్న పోలీసులు

కోడేరు, మార్చి 29: మండలంలోని సింగాయిపల్లి తండాలో శుక్రవారం ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 400లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వసం చేసి సారా తయారీ చేస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నాగిరెడ్డి తెలిపారు. సారా తయారు చేస్తే చ ట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడులలో ఎస్ఐ హన్మంతు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు రూ.21 కోట్లు అందించాం

సర్వారెడ్డిపల్లిలో మహిళా సంఘం రుణాలను రికవరీ చేస్తున్న ఐకేపీ,బ్యాంక్ సిబ్బంది

- 99 శాతం రికవరీ చేశాం
- ఏపీఎం చంద్రయ్య

వంగూరు, మార్చి 29 : మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 2023-24 సంవత్సరానికి గానూ రూ.21,02,65 కోట్ల లక్ష్యం కాగా రూ.21,69,64 కోట్లను అందించామని ఏపీఎం చంద్రయ్య తెలిపారు. మండలంలోని సర్వారెడ్డిపల్లిలో శుక్రవారం గ్రామానికి చెందిన రాజీవ్ మహిళాసంఘం ఏపీజీవీబీ జూపల్లి శాఖలో చాలా రోజులుగా బకాయిలో వున్న రూ.1.80 లక్షలను బ్యాంకు సిబ్బందితో కలిసి వసూలుచేశారు. ఈ సందర్భంగా ఏపీఎం మాట్లాడుతూ మహిళా సంఘాలకు ఇచ్చే లక్ష్యాన్ని అధిగమించి 3శాతం అదనంగా రుణాలు అందించడంతో పాటు 99 శాతం మహిళా సంఘాల రుణాలు రికవరీ అయినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ శివప్రసాద్, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్‌కుమార్‌తో పాటు ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.